క్లుప్తంగా

ఉపాధ్యాయునికి ఎమ్మెల్యే బుర్రా పరామర్శ

పామూరు: మండలంలోని మోట్రావులపాడు గ్రామానికి చెందిన మెడబలిమి మునలయ్య గోపాలపురం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌యంగా పనిచేస్తున్నాడు. ఇటీవల ముసలయ్యకు బైపాస్ సర్జరీ కాగా ఆయన్ను ఎమ్మెల్యే బుర్రా పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హుసేన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, సర్పంచ్ మెడబలిమి గురవయ్య పలువురు ఉన్నారు.

ముగిసిన సప్లిమెంటరీ పరీక్షలు

మర్రిపూడి: స్థానిక జిల్లా పరిత్ పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 2 నుంచి ప్రారంభమైన పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు గురువారంతో ముగిసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ యు.శ్రీనివాసులు తెలిపారు. తెలుగు పరీక్షకు 24 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 23 మంది, హిందీ పరీక్షకు 8 మందికిగాను ఆరుగురు, గణితం పరీక్షకు 44 మందికిగాను 42, సైన్స్ పరీక్షకు 93 మందికిగాను 90 మంది, సోషల్ పరీక్షకు 8 మందికిగాను ఆరుగురు హాజరైనట్లు వివరించారు. ఇంగ్లిష్ పరీక్షకు ఒకరు గైర్హాజరయ్యారని చెప్పారు.

11న ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష

కనిగిరి రూరల్: కనిగిరి ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి ఈ నెల 11న ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ వీవీ రమణయ్య గురువారం తెలిపారు. ఆరో తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు నమోదు చేసుకున్న వారంతా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు తప్పక హాజరు కావాలన్నారు. 11వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్షలు జరుగుతాయన్నారు. పూర్తి వివరాలకు ఆదర్శ పాఠశాలకు సంప్రదించాలని కోరారు.

ఏరువారిపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కనిగిరి రూరల్: మండలంలోని ఏరువారిపల్లిలో చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను పార్టీ నాయకుడులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.20,116 మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, ద్వితీయ బహుమతి రూ.10,116 మేడం పుల్లారెడ్డి, మస్తాన్ అందజేస్తున్నట్లు తెలిపారు. యూత్ నాయకులు చైతన్య, మస్తాన్ పాల్గొన్నారు.

సివిల్స్ సాధించిన విద్యార్థికి రూ.10లక్షలు

సీఎస్‌పురం(పీసీపల్లి): తన కళాశాలలో చదువుతూ సివిల్స్ సాధించిన ప్రతి విద్యార్థికి సొంత నిధులు రూ. 10లక్షలు అందజేస్తానని మాజీ ఎమ్మెల్యే, కేబీఆర్ విద్యాసంస్థల అధినేత కదిరి బాబూరావు అన్నారు. బుధవారం రాత్రి కేబీఆర్ వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు వీడ్కోలు సభ నిర్వహించారు. కార్యక్రమానికి కదిరి బాబూరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత బోధన సిబ్బందితో కలసి జ్యోతిప్రజ్వలన గావించారు. అనంతరం కదిరి మాట్లాడుతూ వ్యవసాయ విద్యను అభ్యసించాలని మారుమూల ఉండే విద్యార్థుల కోసం అన్ని రకాల వసతులు కల్పించామన్నారు. విద్యార్థులు వ్యవసాయ విద్యను పూర్తి చేసి ఉన్నతమైన విద్యను అభ్యసించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు ,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మహా రుద్రపీఠ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడులో వెలసిన మహారుద్రపీఠంలో శివలింగ ప్రతిష్ఠ మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు గురువారం గణపతి పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, అంకురారోపణ కార్యక్రమాలు వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పుట్టమట్టిని తరలించారు. కార్యక్రమంలో శివలింగాలను అందించిన దాతలు కూడా భారీగా పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

ఉలవపాడు: మండలంలో గురువారం నుంచి జరగనున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. ఆత్మకూరు గ్రామంలో రెవెన్యూ సదస్సులో అర్జీలు స్వీకరించారు. 9న ఉదయం 9.30 గంటలకు మన్నేటికోటలో, 13న కరేడు-1, 14న కరేడు- 2, 15న కరేడు- 3, 16 న ఉలవపాడు-1, 20న ఉలవపాడు- 2, 21న ఉలవపాడు-3, 22న భీమవరం- 1, 23 న భీమవరం-3, 27 న బద్దిపూడి, 28న కృష్ణాపురం, 30న వీరేపల్లి, జూలై 4 న చాగల్లు, 5న చాకిచర్ల, 6న పెదపట్టపుపాలెం, 7 న రామాయపట్నం గ్రామాల్లో సదస్సులు జరుగుతాయన్నారు.

ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
- పది, ఇంటర్ ర్యాంకర్లకు ప్రోత్సాహక బహుమతులు అందజేత
- ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యం



ర్యాంకర్లకు ప్రోత్సాహ బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

పామూరు: విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించి తద్వారా ఉజ్వల భవిష్యత్‌ను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. పామూరు విరువూరురోడ్డు షాదీఖానాలో షాదీఖానా డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఇటీవల 10వ తరగతి, ఇంటర్మీడియెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన ముస్లిం విద్యార్థినులకు ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో 593 మార్కులు సాధించిన ఆల్ఫా హైస్కూల్ విద్యార్థిని షేక్.మోమిన్, ఇంటర్మీడియెట్ ఎంపీసీలో 986 మార్కులు సాధించిన అక్షర కళాశాల విద్యార్థిని షేక్.ఆయేషా, హెచ్‌ఈసీలో 929 మార్కులతో జిల్లార్యాంకు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని షేక్.నాగూర్‌బీలకు షాదీఖానా కమిటీ గౌరవాధ్యక్షుడు షేక్.నాయబ్‌రసూల్ తన సొంతనిధులతో సమకూర్చిన నగదు బహుమతులు ఒక్కొక్కరికి రూ..30 వేల వంతున ఎమ్మెల్యే బుర్రా విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత కుల, మత, లింగ, ఆర్థిక అసమానతలు లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యనభ్యసించాలని బడ్జెట్‌లో విద్యారంగానికి 10 శాతంపైగా నిధులను కేటాయించారన్నారు. విద్యాదీవెన, వసతిదీవెన, అమ్మఒడి, విదేశీవిద్య, మెరిట్ విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలపేరుతో ప్రోత్సాహక బహుతులు, ట్యాబ్‌ల పంపిణీ, విద్యాకానుక, నాడునేడుతో పాఠశాలల ఆధునికీకరణ, మౌలిక వసతుల కల్పనతో రాష్ట్రాన్ని విద్యారంగహబ్‌గా తీర్చిదిద్దారన్నారు. ప్రతివిద్యార్థి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని మెరుగైన ఫలితాలతో సత్తాచాటి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ షేక్.రోషన్, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కోఆప్షన్ నాయబ్‌రసూల్, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, హెచ్‌ఎం సీహెచ్ జయరామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, షేక్.హాజీగౌస్, షంషూర్, ఎస్.షరీఫ్, షేక్.జిలానిబాష పలువురు పాల్గొన్నారు.

11న కొండపిలో మెగా నేత్ర వైద్య శిబిరం

కొండపి: వరికూటి మాలకొండయ్య– కోటమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఈ నెల 11వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కొండపి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు డాక్టర్ వరికూటి అమృతపాణి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి, వరికూటి చారిటబుల్ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో పిల్లలు, పెద్దలు, వృద్ధులకు ఉచిత వైద్యం అందించనున్నట్లు తెలిపారు. ఎంపిక చేసిన రోగులకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించడంతోపాటు భోజనం, ప్రయాణ, వసతి సౌకర్యాలు శంకర కంటి ఆసుపత్రివారు సమకూరుస్తానని తెలిపారు. మధ్యతరగతి, ఆర్థిక స్థోమత ఉన్న వారికి సైతం నాణ్యమైన కంటి చికిత్స తక్కువ వ్యయంతో చేస్తారని, వివరాలకు శిబిరం నిర్వాహకులను సంప్రదించాలని సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న రోగులు శస్త్ర చికిత్సకు అవసరమైన ధ్రువపత్రాన్ని అర్హులైన వైద్యుల ద్వారా తీసుకుని మందులతో సహా శిబిరానికి రావాలని స్పష్టం చేశారు. ఎనిమిదేళ్ల లోపు పిల్లలకు సాధారణ నేత్ర సమస్యలు, మెల్లకన్ను, శుక్లం, కంటి నుంచి నీరుకారడం, గాయం వల్ల సంభవించిన నల్లగుడ్డు సమస్యలకు ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరానికి హాజరయ్యే వారు తప్పనిసరిగా ఓటరు కార్డు, ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీకార్డు జిరాక్స్ కాపీలు, ఫోన్ నంబరుతో రావాలని సూచించారు. వివరాలకు 9948302070, 7569113932ను సంప్రదించాలని కోరారు.

11న ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

వలేటివారిపాలెం: మండలంలోని చుండి ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష ఈ నెల 11న నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 సంవత్సరానికి గాను 6వ తరగతిలో చేరేందుకు 11వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు. .

పెన్షన్‌దారులు ఈకేవైసీ చేసుకోవాలి

కందుకూరు రూరల్: పెన్షన్‌దారులంతా విధిగా ఈ–కేవైసీ చేసుకోవాలని సహాయ ఖజానా అధికారి ఆర్.జగజ్జీవన్ తెలిపారు. రెండో శనివారం, ఆదివారం కూడా కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కందుకూరు పరిధిలో మొత్తం 2140 మంది పెన్షన్‌దారులు గాను 1710 మంది ఈ కేవైసీ నమోదు చేసుకున్నారని మిగిలిన 430 మంది కూడా చేయించుకోవాలన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

ఉలవపాడు: విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలని గ్రంథ పాలకుడు దాసరికోటేశ్వరరావు అన్నారు. వేసవి శిక్షణ తరగతుల్లో గురువారం 58 మంది విద్యార్థులు పాల్గొనగా వారితో పుస్తక పఠనం చేయించారు. జాతీయనాయకుల చరిత్రలు, నీతికథలు చదివించారు. అనంతరం శారీరక వ్యాయామం కోసం ఖోఖో ఆటల పోటీలు నిర్వహించారు.

జాతీయ విద్యా విధానంపై తరగతులు

కందుకూరు రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా విధానాన్ని జూన్ 1 నుంచి 15వ తేదీ వరకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా శాస్త్రం, వృత్తి విద్యపై వివిధ సదస్సులు నిర్వహించనున్నట్లు కేంద్ర విద్యాలయం ప్రిన్సిపాల్ రవీంద్రకుమార్ తెలిపారు. ఇందులో భాగంగా కందుకూరు కేంద్ర విద్యాలయంలో ప్రతి రోజు వర్చువల్ విధానంపై అవగాహన కల్పిస్తూ జాతీయ విద్యా విధానంపై తరగతులు నిర్వహిస్తామన్నారు. ఒక్కో అంశంపై ఒక్కో ఉపాధ్యాయుడితో తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.

రెవెన్యూ సదస్సుకు 6 అర్జీలు

కందుకూరు రూరల్: మండలంలోని జి.మేకపాడులో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆరు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ డి.సీతారామయ్య తెలిపారు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని ఒక అర్జీ, మిగిలిన ఐదు అర్జీలు వెబ్ లాండ్ అడంగల్‌లో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని ఇచ్చారు. వీటిని పరిశీలించి తదనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.

సచివాలయాన్ని పరిశీలించిన ఎంపీడీఓ

కందుకూరు రూరల్: మండలంలోని పాలూరు-దొండపాడు గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ పి.విజయశేఖర్ గురువారం పరిశీలించారు. రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామంలోని ప్రజలకు ఇచ్చే సర్వీసులు త్వరితగతిన అయ్యేలా పని చేయాలన్నారు. ఆలస్యం చేయకుండా ఏ అవసరం వచ్చినా వారి వద్దకు వెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా ఉద్యోగి ఉండాలన్నారు.

డాక్టర్ అశోక్‌రెడ్డిపై దాడి హేయం



సమావేశంలో మాట్లాడుతున్న జూపూడి

సింగరాయకొండ: సమాజ సేవే పరమావధిగా పనిచేస్తున్న వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డిపై ఉద్దేశపూర్వకంగా కొందరు దాడి చేయడాన్ని మానవతావాదులు ఖండించాలని రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకరరావు కోరారు. గురువారం రాత్రి డాక్టర్ అశోక్‌రెడ్డిపై జరిగిన దాడిని జూపూడితో పాటు పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఖండించి, సంఘీభావం ప్రకటించారు. రాజకీయాల్లో ఎదగాలంటే ఓర్పు, సహనం ముఖ్యమని, దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. తాను ఎవరి జోలికి వెళ్లనని, తన జోలికొస్తే సహించేది లేదని హెచ్చరించారు. సింగరాయకొండ, పొన్నలూరు ఎంపీపీలు కట్టా శోభారాణి, కె.మాధవరావు, వైస్ ఎంపీపీ షేక్ షకీల, సర్పంచ్ డాక్టర్ శివరామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ మాలె రంగారెడ్డి, వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు, పల్లా అనూరాధ, బోద రమణారెడ్డి, తాండ్ర రామ్మూర్తి, సూదనగుంట శ్రీహరిరావు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పైప్‌లైన్ నిర్మాణ పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న చైర్మన్, కమిషనర్

కనిగిరి రూరల్: పట్టణంలోని దేవాంగనగర్‌లో రూ.25 లక్షలతో జరుగుతున్న పైప్‌లైన్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పైప్‌లైన్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. దేవాంగనగర్, టకారిపాలెం ప్రజలకు పైప్‌లైన్ ద్వారా అన్ని వీధుల్లో కుళాయిలు ఏర్పాటు చేసి నీటి సమస్య పరిష్కరించనున్నట్లు చెప్పారు. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.25లక్షలతో జరుగుతున్న పైప్‌లైన్ పనుల్లో నాణ్యగా ప్రమాణాలు పాటించాలన్నారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రాధాన్యతా క్రమంగా నీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎమ్యునిటీ సెక్రటరీ షంషీర్, షరీఫుద్దీన్, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు



మాట్లాడుతున్న కమిషనర్ నారాయణరావు

కనిగిరి రూరల్: ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు అన్నారు. స్థానిక కార్యాలయంలో గురువారం వార్డు రెవెన్యూ, ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ డీవీఎస్ నారాయణరావు మాట్లాడుతూ పట్టణంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ, వాగు పొరంబోగు, చెరువు, కుంటలు తదితర ఆక్రమిత ప్రభుత్వ భూములను గుర్తించి తక్షణం నివేదిక ఇవ్వాలన్నారు. అనుమతి లేని, అక్రమ కట్టడాలను గుర్తించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా సీతారాముల కల్యాణం



నల్లగండ్లలో సీతారాముల కల్యాణం

హనుమంతునిపాడు: మండలంలోని నల్లగండ్లలో గురువారం సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలకు వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య బత్తుల వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

హనుమంతునిపాడు: స్పందనకు వచ్చిన ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ ఎస్ హరిబాబు అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో వివిధ శాఖలకు సంబంధించి 10 అర్జీలు వచ్చాయని, ప్రతి అర్జీకి సంబంధించి గ్రామాల్లోకి వెళ్లి విచారించి పరిష్కరించాలన్నారు.

సచివాలయాల్లో నిర్దిష్ట వ్యవధిలో సేవలు

లింగసముద్రం: సచివాలయాల్లో లబ్ధిదారులకు నిర్దిష్ట వ్యవధిలో సేవలు అందాలని ఎంపీడీఓ శేషుబాబు అన్నారు. మండలంలోని చినపవని, ముత్యాలపాడు, అన్నెబోయినపల్లె, వీఆర్‌కోట గ్రామ సచివాలయాలను గురువారం తనిఖీ చేశారు. సచివాలయాల్లో ఉద్యోగుల హాజరుపట్టీని, బయోమెట్రిక్‌తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సకాలంలో హాజరుకావాలని, ప్రతి ఒక్కరూ యూనిఫాం ధరించి విధులకు హాజరుకావాలన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు సేవా సర్వీసెస్ పెంచాలని, సర్వీసెస్ అమౌంట్‌ను క్లియర్ చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 వరకు స్పందన నిర్వహించాలన్నారు. జగనన్న లేఅవుట్‌ను సందర్శించి త్వరగా పనులు ప్రారంభించేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు.

798 పొగాకు బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి గురువారం కారుమంచి గ్రామానికి చెందిన రైతులు 818 బేళ్లు తీసుకురాగా 798 కొనుగోలయ్యాయి. 20 బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. గరిష్ట ధర కేజీ రూ.212 కాగా, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.208.38 పలికింది. వేలంలో మొత్తం 28 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

గడిచిన ఐదారురోజులుగా పొగాకు కొనుగోళ్లు ఆశాజనకంగా ఉండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కానీ వారి సంతోషం ఆవిరవ్వడానికి పెద్దగా సమయం పట్టలేదు. కేజీ పొగాకు రూ.215కు కొనుగోలు చేసేందుకు పోటాపోటీగా వ్యవహరించిన వ్యాపారులు.. సిండికేట్‌గా మారి ధరలు పెరగకుండా ఒప్పందం చేసుకున్నారన్న ఆరోపణలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి.

వైభవంగా సాయిబాబా విగ్రహ పతిష్ఠ



సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో బాలినేని, వరికూటి

- పూజల్లో పాల్గొన్న బాలినేని, వరికూటి



హోమాలు నిర్వహిస్తున్న వేదపండితులు

టంగుటూరు: మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన షిరిడీ సాయిబాబా మందిరంలో సాయిబాబా సహిత గణపతి, దత్తాత్రేయ స్వామివార్ల యంత్ర బింబ శిఖర ప్రతిష్ఠ మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి సువర్ణ హస్తములతో, మఠంపల్లి దక్షిణామూర్తి బ్రహ్మత్వంలో గత రెండు రోజులుగా గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశన, జలాధివాసం, వేదపారాయణం, మహా యంత్రానుష్టానములు, సాయి భక్త బృందంతో సంకీర్తన నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి ప్రత్యే పూజలు నిర్వహించి స్వామి వారి ధుని ప్రారంభించారు. పూజల్లో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ.. పార్టీ సీనియర్ నేత, దివంగత రావూరి అయ్యవారయ్య సాయిబాబా ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని, ఆయన కుమారుడు రావూరి ప్రవీణ్‌కుమార్ దాతల సహకారంతో అయ్యవారయ్య కల నెరవేర్చారని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

ముస్లింల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

పామూరు: ముస్లింల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. పామూరు విరువూరురోడ్డులోని షాదీఖానాలో షాదీఖానా అధ్యక్ష, గౌరవాధ్యక్షులు షేక్.రషీద్, షేక్.నాయబ్‌రసూల్‌ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రూ.10 లక్షలతో షాదీఖానా అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ కుటుంబం ముస్లింల సంక్షేమానికి అండగా నిలిచిందన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సాఆర్ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపి ముస్లింల పక్షపాతిగా నిలిచారన్నారు. షాదీఖానా అభివృద్ధికోసం నేడు, నాడు ఎంపీమాగుంల శ్రీనివాసులురెడ్డి నిధులు కేటాయించి ముస్లింలపట్ల ఔదార్యాన్ని చాటుకున్నారన్నారు. మండలంలో ఇంటింటికీ కుళాయి పనులు త్వరగా పూర్తి చేసి నీరు సరఫరా చేస్తామన్నారు. అర్హులకు నివేశనాస్థలాలు, సంక్షేమ పథకాలు, ఖాజీ, మౌలానాలకు వేతనాలతో ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ముస్లింలు వైఎస్సార్‌సీపీకి వెన్నుదన్నుగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో సైతం వైఎస్సార్ సీపీని విజయపథకంలో నడిపించి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హుసేన్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకటసుజాత, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీవైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఖాజీ ఖాదర్‌బాషా, ఎంపీటీసీ షేక్.అబ్దుల్, షేక్.షంషూర్, షరీఫ్, జిలానీబాష, షేక్.జమీలా, ఖాదర్‌బాషా, బారాషరీఫ్, సిటిజన్ నాయబ్‌రసూల్, షేక్.నాయబ్‌రసూల్, ఖాజాహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన బాలోత్సవం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ చెన్నుక్రిష్ణ

పామూరు: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల పైనా దృష్టి సారించాలని జనవిజ్ఞాన వేదిక మండల గౌరవాధ్యక్షుడు, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ తిరివీధి చెన్నక్రిష్ణ అన్నారు. స్థానిక డీవీపాలెం పాఠశాలలో ఐదు రోజులుగా జరుగుతున్న బాలోత్సవం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహుమతి ప్రధానంలో డాక్టర్ చెన్నక్రిష్ణ మాట్లాడుతూ బాలోత్సవ్‌లో విద్యార్థులు డాన్స్, చిత్రలేఖనం, సైన్స్, గణితం, మ్యాజిక్స్, కవితలు, డ్రాఫ్టింగ్ తదితర అంశాల్లో శిక్షణ పొంది విశేష ప్రతిభ కనబరిచారన్నారు. పిల్లలను మూఢనమ్మకాలకు దూరంగా ఉంచాలన్నారు. ఈసందర్భంగా బాలోత్సవ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఐద్వా నాయకురాలు సయ్యద్ షమ్మి, సీపీఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి, కె.శంకర్, పిల్లలు పాల్గొన్నారు.

నేడు పొన్నలూరులో గడప గడపకు మన ప్రభుత్వం

పొన్నలూరు: పొన్నలూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల నాయకులు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొనాలని గురువారం ఓ ప్రకటనలో కోరారు.